# ప్లాన్

ఆదిత్య

బెంగుళూరు సిటీకి సుమారు పాతిక కిలోమీటర్ల దూరంలోని రాంనగర్ పొలిమేరలో పిల్లలు క్రికెట్ ఆడుకుంటున్నారు. సిద్దు బ్యాటింగ్ చేస్తున్నాడు. గోపీ బౌలింగ్ చేస్తున్నాడు. అక్కడున్న పిల్లలందరిలోకి చిన్నవాడు సిద్దు. వాడికి బ్యాటింగ్ చేసే అవకాశం ఎప్పుడోగాని రాదు. అందుకే బ్యాట్‌ను వదలకుండా బంతుల్ని బాదుతున్నాడు సిద్దు. విసుగు పుట్టిన మిగతా పిల్లలు సిద్ధును ఎలాగైనా అవుట్ చేయాలని గోపీని ఉత్సాహపరుస్తున్నారు.



గోపీ కూడా చాలా పట్టుదలగా బంతులు విసురుగా విసురుతున్నాడు. ఈసారి గోపీ విసిరిన బంతి గాల్లో ఉండగానే బ్యాట్‌తో బలంగా బాదాడు, బాల్ గాల్లో తేలిపోయింది. సిద్దు మొహంలో ఆనందం తాండవించింది. బంతి వైపే చూస్తున్నాడు. అలా గాల్లో లేచిన బంతి దూరంగా ఉన్న ఫామ్ హౌస్‌లో పడింది. పిల్లలంతా ''అవుట్..అవుట్..'' అంటూ కేకలేయసాగారు.

బెలూన్‌లా ఉబ్బిన సిద్దు మొహం చిన్న పోయింది. ''ఒరే! బంతి ఆ ఫామ్‌హౌస్‌లో పడింది. అందులో బంతి పడితే అవుట్. అంతేకాదు ఎవరైతే బంతి అందులో పడేశారో వాళ్లే ఆ బంతిని వెదికి తీసుకురావాలి.. కనుక సిద్దూ నువ్వే వెళ్లి తీసుకురా..'' అన్నాడు గోపీ.

సిద్దు భయంగా ''ఆ వాచ్‌మెన్ చూస్తే నన్ను చంపేస్తాడురా..'' అన్నాడు.

''అదంతా మాకు తెలీదు, నువ్వే వెళ్లి తీసుకురా..'' అన్నారు పిల్లలందరూ.

ఇక తప్పదనుకుని బ్యాట్ పక్కకు పెట్టి వెళ్లాడు. అటూ ఇటూ చూశాడు వాచ్‌మెన్ ఎక్కడా కనిపించకపోవడంతో ధైర్యం చేసి ఇనుపకంచె దాటి లోపలికెళ్ళాడు సిద్దు.

ఓ పక్క రాళ్ళతో కూడిన మట్టిదిబ్బ కనిపించింది. ఆ రాళ్ళ మధ్య బాల్ ఇరుక్కుని ఉండొచ్చునని భావించి ఆ సందులోకి చేతిని దూర్చి వెదకసాగాడు. కొద్ది సేపటికి చేతికేదో గుండ్రటి వస్తువు తగిలింది. సిద్దు సంతోషంగా.. ''ఒరేయ్ వాచ్‌మెన్ లేడు గాని ఇటు రండిరా ఈ రాళ్ళకింద బంతి వుంది'' అనేసరికి అతని జత గాళ్ళు ఇద్దరు ముగ్గురు అక్కడకు చేరుకున్నారు.

ఓ అయిదు నిమిషాలు కష్టపడి అందరూ రాళ్లని తొలగించారు. సిద్దు చేతికి దొరికిన బంతిని బలంగా బయటకి లాగారు. చేతిలోని వస్తువును చూస్తూనే అందరూ 'కెవ్వు..'మని అరిచారు. సిద్దు చేతిలో ఉన్నది క్రికెట్‌బాల్ కాదు ఓ మనిషి పుర్రె.

పిల్లల అరుపులకు రోడ్డు మీద తిరుగుతున్న జనాలు అక్కడ పోగయ్యారు.

* * *

కొద్ది నిమిషాల్లో పోలీసు జీపు అక్కడకు చేరింది. ఎస్‌ఐ యశ్వంత్ తన బృందంతో అక్కడకు చేరుకున్నాడు. ముందు ఆ ఫామ్‌హౌస్ ఎవరిదో ఆరా తీశాడు యశ్వంత్. ఆ ఫామ్ హౌస్ బెంగుళూరులోని బిజినెస్‌మెన్ విక్రమ్‌దని తెలిసింది.

పుర్రె దొరికిన చోటే తవ్వకాలు జరిపారు,అక్కడ తలలేని అస్థిపంజరం దొరికింది. ఆ రెండింటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించాడు యశ్వంత్. ఫామ్ హౌస్ వాచ్‌మెన్ గురించి వాకబు చేశాడు.

వాచ్‌మెన్ పేరు గుండప్ప. పదిహేను రోజులుగా వాచ్‌మెన్ డ్యూటీకి రావడం లేదని తెలిసింది. జవహర్‌నగర్‌లోని గుండప్ప ఇంటికి వెళ్ళాడు ఎస్‌ఐ యశ్వంత్. పోలీసుల్ని చూస్తూనే భయంతో గజగజ వణికింది గుండప్ప భార్య తులసి.

''ఏయ్..గుండప్ప ఎక్కడ..? పిలువు'' గట్టిగా అరిచాడు యశ్వంత్.

''ఇంట్లో లేడయ్యా.. మా ఊరికెళ్ళాడు'' చెప్పింది తులసి.

''ఏ ఊరెళ్ళాడు..?''

''రాయ్‌చూర్..'' భయంగా చెప్పింది.

''ఆ ఫామ్ హౌస్ యజమాని ఎవరు?''

''విక్రమ్ బాబుది.. మెజిస్టిక్ సర్కిల్‌లో అతని ఇల్లు, ఆ పక్కనే ఆఫీసు ఉన్నాయి''

''గుండప్ప ఎప్పుడొస్తాడు?''

''ఇంక రాడయ్యా.. అంటూ నాలిక్కరుచుకుని ఓ పదిరోజుల తర్వాత వస్తాడయ్యా'' అంది తులసి.

''సరే మళ్ళీ అవసరమైతే వస్తా'' అంటూ బయలుదేరిన యశ్వంత్‌ను పక్కగదిలో ఉన్న ఓ ఫోటో ఆకర్షించింది. జీపు ఎక్కి మెజిస్టిక్ సర్కిల్‌లోని విక్రమ్ ఆఫీసుకి బయలుదేరాడు యశ్వంత్.

* * *

మెజిస్టిక్ సర్కిల్‌లోని యునిటి హౌస్ బిల్డింగ్‌లోని ఇరవయ్యో అంతస్తుకు చేరుకున్నాడు యశ్వంత్. అక్కడ కనిపించింది 'వివివి ఫైనాన్స్ కంపెనీ' అన్న బోర్డ్. లోపలికి వెళ్ళగానే పిఏ మంజుల ఎదురొచ్చి ''ఎవరు కావాలి సార్'' అంటూ అడిగింది.

''విక్రమ్ కావాలి..'' అని యశ్వంత్ అడగడంతో టక్కున ''సార్ లేరు..ముంబాయి వెళ్ళారు, వారం పదిరోజుల దాకా రారు'' అంది.

అప్పటికే ఎమ్‌డి చాంబర్‌లోకి ప్రవేశించాడు యశ్వంత్. విక్రమ్ సీటు ఖాళీగా ఉంది. టేబుల్‌పై నల్లరంగు పులిమిన పుర్రె కనిపించింది. దాన్ని యాష్ ట్రేగా ఉపయోగిస్తున్నారు. అందులో నుండి పొగ రావడం కనిపించింది. చేతిలోకి తీసుకొని చూశాడు, సగం కాలిన సిగరెట్ పీక కనిపించింది. ఆ యాష్ ట్రేని యధాతథంగా జాగ్రత్త చేశాడు.

''అసలు ఈ వివివి అంటే ఏమిటీ?'' మంజులను అడిగాడు యశ్వంత్.

''విక్రమ్, వినోద్, విజయ్.. ఈ ముగ్గురు పార్ట్‌నర్లు. అందుకే కంపెనీకి ముగ్గురి పేర్లు కలిసొచ్చేలా ఆ పేరు పెట్టారు..'' వివరించింది మంజుల.

''మరి మిగతా ఇద్దరెక్కడ..?''

''వాళ్ళు కూడా ఏదో టూరు వెళ్ళి ఉంటారు, అన్ని విషయాలు నాకు చెప్పరుగా..''

''మీ సార్ రాగానే నాకు కబురు చెయ్యి'' అంటూ వెళ్ళిపోయాడు యశ్వంత్.

* * *

విక్రమ్ రూమ్‌లో దొరికిన యాష్‌ట్రేని టెస్ట్‌కు పంపించాడు ఎస్ఐ. సాయంత్రానికల్లా రిపోర్ట్స్ వచ్చాయి. ఆ యాష్‌ట్రే పుర్రె నిజమైన మనిషి పుర్రెగా ధ్రువీకరించారు పోలీసులు. అలాగే ఫామ్ హౌస్‌లో దొరికిన పుర్రెతో ఓ ఊహచిత్రాన్ని గీయించారు. అది 'వివివి' త్రయంలో వినోద్‌ను పోలివున్నాయి. అంటే వినోద్‌ని ఎవరో హత్య చేశారని స్పష్టమైంది.

ఎస్ఐ అలా ఆలోచనలో ఉండగా అతని సెల్ మోగింది. సెల్ ఆన్ చేశాడు, అవతలి వైపు నుండి ''సార్ నేనే విక్రమ్‌ని..నాతో ఏదో పని ఉందని మా పిఏ మంజుల చెప్పింది. మీకు అభ్యంతరం లేకుంటే కబ్బన్‌పార్కు దగ్గరున్న విజయ్ ఇంటికి వచ్చెయండని'' అడ్రస్ చెప్పి ఫోన్ కట్ చేశాడు విక్రమ్.

క్షణం ఆలస్యం చేయకుండా విజయ్ ఇంటికి వెళ్ళాడు యశ్వంత్. అతను వెళ్ళేసరికి ఇల్లంతా ఖాళీగా వుంది. విజయ్ టేబుల్ సొరుగులో విక్రమ్ ఫామ్‌హౌస్ తాళాలు, ఓ కత్తి కనిపించాయి. ఓ ప్లాస్టిక్ కవర్లో రక్తం మరకలున్న ప్యాంట్, షర్టు దొరికాయి.

అసలు తనను ఇక్కడికి రమ్మన్న విక్రమ్ జాడ లేదు. విజయ్ ఇంట్లో దొరికిన బట్టలు వినోద్‌కు చెందినవిగా గుర్తించారు.

అంటే మట్టుబెట్టింది విజయ్ అన్న అనుమానం పొడసూపింది. ఆ దిశగా మళ్ళీ శోధన ప్రారంభమైంది. ముందుగా హతుడు వినోద్ ఇంటికి వెళ్ళాడు యశ్వంత్. వినోద్ ఇంట్లో వాళ్ళను వినోద్ గురించి అడగగా, అతను సింగపూర్ వెళ్ళాడని మరోవారం వరకు తిరిగిరాడని తెలిపారు. అలాగే విజయ్ గురించి ఎంక్వయిరీ ప్రారంభించారు. విజయ్ ఇంటి దగ్గర మఫ్టీలో పోలీసులను ఉంచాడు.

* * *

ఎస్ఐ యశ్వంత్ అనుమానం నిజమయింది. ఓ అర్ధరాత్రివేళ దొంగలా తన ఇంట్లో ప్రవేశిస్తున్న విజయ్‌ని పోలీసులు పట్టుకుని యశ్వంత్ ముందు హాజరు పరిచారు.

''మిస్టర్ విజయ్..నిజం చెప్పండి.. ఈ హత్యలు, ఈ దారుణాలు ఎందుకు చేశావు? నేనీ హత్య చేయలేదని తప్పించుకోలేవు. హతుడు వినోద్ దుస్తులు నీ ఇంట్లో లభించాయి. అంతేకాదు హత్యకు ఉపయోగించిన ఆయుధాలు కూడా నీ టేబుల్ సొరుగులో దొరికాయి. అన్నింటికన్నా ముఖ్యం గత పదిహేను రోజులుగా నువ్వు అదృశ్యమయ్యావు. అంటే పోలీసుల కంటపడకూడదని తప్పించుకు తిరుగుతున్నావు. వినోద్‌ను హత్య చేసిన నేరానికి నిన్ను అరెస్ట్ చేస్తున్నాం'' అనేసరికి– ''మీరు నమ్మినా నమ్మకపోయినా నేను చెబుతోంది నిజం, నేనీ హత్య చేయలేదు'' అంటూ వాపోయాడు విజయ్.

''మరీ... కంటికి కనిపించే సాక్ష్యాలన్నీ తప్పంటావా?''

''చాలా సందర్భాల్లో కంటికి కనిపించిందంతా నిజం కాదు. మీరు వింటానంటే జరిగింది వివరిస్తా'' అంటూ ఏప్రిల్ ఒకటో తేదీనాడు జరిగిన సంఘటన వివరించసాగాడు.

* * *

''ఏప్రిల్ ఒకటో తేదీనాడు విక్రమ్ తన ఫాంహౌస్‌లో పార్టీ ఏర్పాటు చేశాడు. నేనూ, వినోద్ ముందుగానే చేరుకున్నాం. విక్రమ్ ఫోన్

# బాలీవుడ్ గుమ్మడి అలోక్‌నాథ్



**టాలీవుడ్‌కి** గుమ్మడి ఎలాంటివారో బాలీవుడ్‌కి అలోక్‌నాథ్ అలాంటివాడు. హిందీ సీరియల్స్‌లోనూ, సినిమాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్న అలోక్‌నాథ్ తనకు గాడ్‌ఫాదర్స్ ఎవరూ లేరని చెపుతున్నారు. జీవితంలో అదృష్టం అనేది ఒకేసారి తలుపు తడుతుంది. నా జీవితంలో అదృష్టం 'బునియాద్' రూపంలో తలుపు తట్టింది. బునియాద్ సీరియల్ నా జీవితాన్ని మలుపు తిప్పింది. అప్పటి దాకా ఒడిదుడుకులుగా సాగుతున్న నా జీవితంలో అప్పటి నుంచి దశ తిరిగింది. చిన్నప్పటి నుంచి నాటకాలు అంటే నాకు చాలా ఇష్టం. ఎంత చిన్న పాత్ర వేయడానికైనా సిద్ధపడేవాడిని. బిఏ పూర్తి చేసుకొని కాలేజీ నుంచి బయటకి వచ్చాక పూర్తిగా నాటకాలకే అంకితమై పోయాను. బునియాద్‌కు ముందు నాటకాలలో చిన్నా చితకా పాత్రలువేసినా చెప్పుకోదగిన స్థాయిలో రాలేదు. రమేష్ సిప్పి తన టీవీ సీరియల్ బునియాద్‌లో మొట్టమొదటిసారిగా నాకు మంచి అవకాశం ఇచ్చారు. ఆ సీరియల్ సాధించిన ఘన విజయం మీకు గుర్తుండే వుంటుంది. ఆటు తర్వాత వేషాల కోసం తిరిగి చూసుకోవలసిన అవసరం రాలేదు. బాలీవుడ్‌లో అగ్రతారల నుంచి ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి వస్తున్న నూతన తారల వరకూ అందరితోనూ నటించాను. కొత్త వారితో నటించడానికి నేను ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. సినిమాలలో కన్నా సీరియల్స్‌లో నటించడానికే నేను ఎక్కువ ఇష్టపడతాను. సినిమాలలో కన్నా సీరియల్స్ ద్వారానే ప్రేక్షకులకు దగ్గర కాగలమన్నది నా ఫీలింగ్. సినిమాలో పూర్తిస్థాయిలో నటించడానికి వీలుపడకపోవచ్చు. అదే సీరియల్స్‌లో మన నటనా కౌశలం అంతా చూపించవచ్చు. ఈ రెండు కారణాల వలన సినిమాలకన్నా సీరియల్స్‌లో చేయడానికే ఎక్కువ ఇష్టపడతాను. అవార్డుల విషయానికి వస్తే వాటి మీద నాకు పెద్దగా నమ్మకం లేదు. ప్రేక్షకుల అభిమానమే పెద్ద అవార్డు కింద భావిస్తాను. వారి అభిమానం వున్నంత వరకూ నాకు ఎలాంటి అవార్డులు అక్కర్లేదు అంటున్నాడు 51సంవత్సరాల అలోక్‌నాథ్. నేను నటించిన సీరియల్స్‌లో అన్ని పాత్రలూ నాకు ఇష్టమైనవే. కానీ 'బిదాయి'లో మధ్యతరగతి పాత్ర నన్నెంతో ప్రభావితం చేసింది. నిజ జీవితానికి చాలా దగ్గరలో వుండే పాత్ర ఇది. ఇప్పటి వరకూ ఎన్నో రకాల పాత్రలు పోషించిన అలోక్‌నాథ్ తన కెరీర్ సంతోషంగానే సాగిందని అంటున్నారు. ఏ నటుడికైనా కొద్ది కాలమైనా గ్యాప్ అనేది సహజమే కానీ నా జీవితంలో మాత్రం అలాంటి గ్యాప్ ఇంతవరకూ రాలేదు. ముందు ముందు కూడా అలా సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నాను అంటున్నారు. అన్నగా, బాబాయ్‌గా, మామగా, తండ్రిగా బహు పాత్రలను పోషించిన ఈ నటుడి ఆశ తీరాలని భావిద్దాం.

చేసి ఏదో అత్యవసరమైన పనిపడిందని, తను వచ్చే వరకు కొంచెం ఆలస్యం అవుతుందని, అంతవరకు ఎదురు చూడక్కర్లేదని పార్టీ ప్రారంభించమని చెప్పాడు. అంతేకాదు వాచ్‌మెన్ గుండప్పతో మాకు కావాల్సిన మద్యం, ఫుడ్ పంపించాడు.

వాడు దగ్గరుండి ఆ రెండింటినీ సర్వ్ చేయసాగాడు. ఓ మూడు రౌండ్లు పూర్తయ్యేసరికి, మా ఇద్దరి మధ్య మాటలు వాక్ప్రవాహంలా సాగాయి. మా ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. ఇంచుమించు దెబ్బలాడుకోసాగాం, నా చేతిలో బాటిల్‌తో వినోద్ తలపై బాదాను అతను కూడా తన చేతికి దొరికిన కర్ర నాపై విసిరేశాడు. ఇద్దరం కుప్పకూలాం. నా కళ్ళు బరువుగా మూతపడ్డాయి. ఇద్దరం మూర్ఛపోయాం. అలా ఎంతసేపు వున్నామో నాకు తెలియలేదు.

నేను కళ్ళు తెరిచేసరికి వినోద్ నా పక్కనే పడుకున్నాడు కాని ఆ దృశ్యం చూస్తూనే నాకు నోట మాట రాలేదు. అది వినోద్ తల లేని మొండెం.

నాకు కళ్ళు తిరిగినట్టయింది. భయంతో అక్కడి నుండి పారిపోయాను. అంతే నాకు తెలిసింది'' అంటూ జరిగిందంతా వివరించాడు.

''మరింతకాలం విషయం పోలీసులకెందుకు చెప్పలేదు'' అడిగాడు యశ్వంత్.

''కేవలం ఆ నేరం నా మీద పడుతుందన్న భయంతోనే ఇలా అజ్ఞాతవాసం గడుపుతున్నాను'' చెప్పాడు విజయ్.

''అంటే ఆ రాత్రి ఫామ్‌హౌస్‌లో మూడో వ్యక్తి ఎవరో వచ్చి ఉండాలి''

''అదే జరిగుంటుంది..''అన్నాడు విజయ్.

''ఎందుకైనా మంచిది మీరు మా కస్టడీలోనే ఉండండి. లేకుంటే మీ ప్రాణాలకు ప్రమాదం..'' అంటూ హెచ్చరించాడు ఎస్ఐ. అలాగే అన్నట్టుగా తలూపాడు విజయ్.

* * *

అర్ధరాత్రి విజయ్ ఇంటి గోడ దూకి ఇంట్లో ప్రవేశించాడతను. అతనా ఇంట్లో ప్రవేశించిన కొద్ది సేపటికే మరో వ్యక్తి ఆ వెనుకే విజయ్ ఇంట్లో అడుగుపెట్టాడు. విజయ్ లైటు కూడా వేసుకోకుండా మంచం మీద పడుకున్నాడు. ఆ వెనుకే ప్రవేశించిన అగంతకుడు, తనబొడ్లో దాచుకున్న కత్తి ఎత్తి విజయ్ గుండెల్లో పొడవబోయాడు.

కాని అతని చెయ్యి గాల్లో ఉండగానే ఢాంమ్మని రివాల్వర్ పేలి చేతిలో కత్తి ఎగిరి దూరంగా పడింది. మరుక్షణమే లైట్లు వెలిగాయి.

మంచంపై ఉన్న వ్యక్తిని చూస్తూనే ఉలిక్కిపడ్డాడు అగంతకుడు. మంచం మీద ఉన్నది ఎస్ఐ యశ్వంత్. అతని చేతిలో నల్లని రివాల్వర్ తళతళ మెరుస్తోంది.

''మిస్టర్ విక్రమ్ ఆడిన నాటకం చాలు.. ఇన్ని అనర్థాలకు సూత్రధారివి నువ్వు. నీ చేతికి మట్టి అంటుకోకుండా నీ పార్ట్‌నర్స్‌ను మట్టుబెడదామని ప్లాన్ వేశావు.

అందులో భాగంగా ఏప్రిల్ ఒకటో తేదీన ఫామ్‌హౌస్‌లో పార్టీ అరేంజ్ చేశావు. బాగా తాగి గొడవపడి మూర్ఛపోయిన నీ పార్ట్‌నర్స్‌ని చూస్తూనే నీ ప్లాన్ అమలు చేశావు, వినోద్‌ని హత్య చేసి తలను శరీరం నుండి విడదీసి పాతిపెట్టావు. ఉదయం అది చూసిన విజయ్ ఆ నేరం తనపై పడుతుందనుకుని అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు.

అయితే వీటన్నింటికీ సహకరించిన వాచ్‌మెన్ గుండప్పను కూడా నువ్వే చంపావు, వాడి తలను డెకరేటివ్ పీస్ యాష్‌ట్రేగా చేసి నీ దగ్గరుంచుకున్నావు.

వాడి భార్య తులసికి లక్ష రూపాయలిచ్చి,దాని నోరు మూయించావు. కాని నిజం నిప్పులాంటిది.

శత్రుశేషం మిగలకూడదనుకుని ఈ బెడ్‌పై పడుకున్న నన్ను విజయ్ అనుకుని చంపబోయావు. విజయ్ మా ఆధీనంలో ఉన్నాడు.. ఈ వివరాలు చాలా? ఇంకా చెప్పాలా?'' అంటూ ఎస్ఐ ప్రశ్నించేసరికి తలొంచుకున్నాడు విక్రమ్. విక్రమ్‌ను అరెస్ట్ చేశారు. విజయ్ నిరపరాధిగా విడుదలయ్యాడు. కేసు విచారణలో వుంది.

★